
దుక్కి దున్నుతున్న రైతు (ఫైల్)

# పంటల ప్రణాళిక ఖరారు!

- వానాకాలం యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసిన అధికారులు
- జిల్లాలో 3.70 లక్షల ఎకరాల్లో సాగవుతాయని అంచనా
- 74,251 మెట్రిక్ టన్నుల ఎరువులకు ప్రతిపాదనలు
- సాగులో వరికే ప్రాధాన్యం
- తరువాతి స్థానంలో పత్తి

జనగామ, మే 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వానాకాలం పంటల సాగుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధమైంది. ఈ వానాకాలం సీజన్‌లో జిల్లావ్యాప్తంగా సాగయ్యే పంటలు, అవసరమైన ఎరువులు, విత్తనాలకు సంబధించి అంచనా ప్రణాళికను జిల్లా వ్యవసాయ అధికారులు సిద్ధం చేసుకున్నారు. జిల్లాలో నేల స్వభావాన్ని బట్టి ఏయే పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు అయ్యే అవకాశం ఉందనే దాన్ని బట్టి మండలాల వారీగా ప్రణాళిక తయారు చేశారు. జూన్ నెల నుంచి వానాకాలం సీజన్ ప్రారంభం కానుండడంతో ఆలోగా పంటల ప్రణాళిక, అవసరమయ్యే ఎరువులు, విత్తనాలను తెప్పించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్నారు. జిల్లావ్యాప్తంగా ఈ సీజన్‌లో అన్ని రకాల పంటలు కలిపి 3.70 లక్షల ఎకరాల్లో సాగు అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

### జిల్లాలో 3.70 లక్షల ఎకరాల్లో..



ఈ వానాకాలం సీజన్‌లో జిల్లావ్యాప్తంగా అన్ని రకాల పంటలు కలిపి 3.70 లక్షల ఎకరాల్లో సాగు అవుతాయని అధికారులు అంచనా వేశారు. ఇందులో వరి పంట 2.10 లక్షల ఎకరాల్లో, పత్తి 1.45 లక్షల ఎకరాల్లో, కందులు 10 వేల ఎకరాల్లో, ఇతర పంటలు 5 వేల ఎకరాల్లో సాగవుతాయని భావిస్తున్నారు. గత ఏడాది వానాకాలం సీజన్‌లో జిల్లావ్యాప్తంగా 3,76,625 ఎకరాల్లో పంటలు సాగవుతాయని అంచనా వేశారు. అప్పుడు వరి 1.90 లక్షల ఎకరాలు, పత్తి 1.70 లక్షల ఎకరాల్లో సాగవుతుందని భావించారు. కాగా.. ఈసారి అంచనాలో మార్పులు చేశారు. వరి పంట అంచనా విస్తీర్ణం పెరిగి పత్తి అంచనా విస్తీర్ణాన్ని తగ్గించారు. ఈ సీజన్‌లో పంటల సాగుకు సంబంధించి 63 వేల క్వింటాళ్ల వరి విత్తనాలు, 4.35 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు, 400 క్వింటాళ్ల కంది విత్తనాలు అవసరమవుతాయని అంచనా వేసి విత్తనాలు తెప్పిస్తున్నారు.

### పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలి...

**- వినోద్‌కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి**



రైతులు వానాకాలం సీజన్‌లో పంటల మార్పిడిపై దృష్టి సారించాలి. దీనివల్ల భూసారం పెరిగి అధిక దిగుబడులు వచ్చే ఆస్కారం ఉంటుంది. అదే విధంగా తొలకరి వర్షాల కంటే ముందస్తుగా దుక్కులను దున్ని సిద్ధంగా ఉంచుకోవాలి. పంటల సాగులో మెలకువలపై క్షేత్రస్థాయిలోని ఏఈవోలు, ఏవోల సూచనలను పాటించాలి. జిల్లావ్యాప్తంగా ఈ సీజన్‌లో 3.70 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అంచనా వేస్తున్నాం. ఇందుకు సంబంధించి ఎరువులు, విత్తనాలను సీజన్ ప్రారంభం నాటికే సిద్ధంగా ఉంచుతాం.

### 74,251 మెట్రిక్ టన్నుల ఎరువులకు ప్రతిపాదన

వానాకాలం సీజన్‌కు సంబంధించి జిల్లావ్యాప్తంగా 74,251 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు. అవసరమయ్యే ఎరువులకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. సీజన్ ఆరంభం కాగానే అవసరమైన ఎరువులు జిల్లాకు చేరుకోనున్నాయి. జిల్లావ్యాప్తంగా 37 వేల మెట్రిక్ టన్నుల యూరియా, 14,800 మెట్రిక్ టన్నుల డీఏపీ, 16,366 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 6085 మెట్రిక్ టన్నుల పొటాష్ అవసరమవుతాయని అధికారులు తేల్చారు.

**వానాకాలం సీజన్‌లో పంటల సాగు అంచనా విస్తీర్ణం (ఎకరాల్లో)**

| పంట | ఎకరాలు |
|---|---|
| వరి | 2.10 లక్షలు |
| పత్తి | 1.45 లక్షలు |
| కంది | 10 వేలు |
| ఇతర పంటలు | 5 వేలు |
| మొత్తం | 3.70 లక్షలు |

**అవసరమయ్యే ఎరువులు (మెట్రిక్ టన్నుల్లో)**

| | |
|---|---|
| యూరియా | 37,000 |
| డీఏపీ | 14,800 |
| కాంప్లెక్స్ | 16,366 |
| మ్యూరేట్ ఆఫ్ పొటాష్ | 6085 |
| మొత్తం | 74,251 |

**మండలాల వారీగా అన్ని పంటల సాగు అంచనా విస్తీర్ణం(ఎకరాల్లో), అవసరమయ్యే ఎరువులు (మెట్రిక్ టన్నుల్లో)**

| మండలం | ఎకరాలు | ఎరువులు |
|---|---|---|
| చిల్పూరు | 24,390 | 5024 |
| స్టేషన్‌ఘన్‌పూర్ | 27,240 | 5448 |
| లింగాలఘనపురం | 32,750 | 6550 |
| రఘునాథపల్లి | 46,230 | 9172 |
| జఫర్‌ఘడ్ | 27,900 | 5607 |
| బచ్చన్నపేట | 32,900 | 6613 |
| జనగామ | 28,980 | 5825 |
| నర్మెట్ట | 21,500 | 4322 |
| తరిగొప్పుల | 18,850 | 3789 |
| దేవరుప్పుల | 38,150 | 7608 |
| కొడకండ్ల | 23,800 | 4784 |
| పాలకుర్తి | 47,310 | 9509 |
| మొత్తం | 3,70,000 | 74,251 |

## ఆర్థిక ప్రగతి కోసమే సహకార సంఘాలు

**- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ కల్చరల్, మే 17: నిరుపేదలు, రైతుల ఆర్థిక ప్రగతి పెంచేందుకే సహకార సంఘాల ద్వారా సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి సహకార సంఘాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల అవసరాలను గుర్తించి అందుకు తగినట్లుగా ప్రాధాన్యత గత అంశాలను ఎంచుకొని గ్రామ స్థాయిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల నిర్మాణం, జన ఔషధ మందుల షాపుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య సహకార సంఘాలు, పాల ఉత్పత్తుల సహకార సంఘాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో రైస్ మిల్స్, పెట్రోల్ బంక్స్ వంటి వాటికి కొరత ఉన్నందున సహకార సంఘాల ద్వారా వాటిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా గ్రామీణాభివృ శాఖ సహకారంతో మహిళా సంఘాల సహకారం తీసుకోవాలని, తద్వారా మహిళలు మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, సహకార శాఖ అధికారి రాజేందర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, పశు సంవర్థక శాఖ అధికారి మనోహర్, మత్స్యశాఖ అధికారి నాగులు, డీసీసీబీ అధికారి నవీన్, విజయ డైరీ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనుల పరిశీలన..

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని స్టేషన్‌రోడ్డులో గల మండల ప్రజా పరిషత్ పాఠశాలను ఆయన సందర్శించి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. తాగునీటి సంపులు, మరుగుదొడ్లను పరిశీలించి పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. వాష్ ఏరియా బేసిన్‌లలో ట్యాప్‌లను పటిష్ఠంగా ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యుత్, కాంపౌండ్ వాల్, గేట్ తదితర మౌలిక సదుపాయాలపై ఆరా తీసి తగిన సూచనలు చేశారు. ఎటువంటి నిర్లక్ష్యం తగదని, గుర్తించిన పనులను ఈ నెల 25 లోగా పూర్తి చేయాలని అన్నారు. ఆయన వెంట డీఈవో కె.రాము పాల్గొన్నారు.

### పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి..

పెండింగ్‌లో ఉన్న ధరణి, ప్రజావాణి దరఖాస్తులను నెలాఖరుకల్లా పరిష్కరించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హైద్రాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్లు, పెండింగ్ ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులు, పాఠశాలల మౌలిక వసతులపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. జూన్ 12న పాఠశాలల రీఓపెనింగ్ ఉన్నందున అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను వేగవంతం చేయాలన్నారు. టాయిలెట్స్, విద్యుత్, తాగునీరు, ఫర్నీచర్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే జిల్లాకు యూనిఫాం క్లాత్ వచ్చినందున కుట్టు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ పనుల పై ప్రతి రోజూ నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేసి సకాలంలో రైస్ మిల్లులకు తరలించాలన్నారు. సమావేశంలో ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీసీఎస్‌వో రోజారాణి, డీఆర్‌డీవో మొగులప్ప, డీఈవో రాము, డీఏవో వినోద్‌కుమార్, డీఎంసీఎస్ ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'బెస్ట్ అవైలబుల్'కు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ కల్చరల్, మే 17: షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థుల నుంచి బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.దయానందరాణి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను 1వ తరగతి, 5వ తరగతిలో ప్రవేశాలకు జూన్ 7 లోగా దరఖాస్తు చేసుకోవాలి. స్టేషన్‌ఘన్‌పూర్ సెయింట్ థామస్ స్కూల్, పాలకుర్తి సిద్దార్థ విద్యాలయం, కడవెండి జాన్ బ్రిటో హైస్కూల్, నిడిగొండ సెయింట్ పీటర్ ఫౌండేషన్ హైస్కూల్‌లో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద సీట్లు కేటాయించారు. వివరాలకు 9848503644 నంబరులో సంప్రదించవచ్చని ఆమె పేర్కొన్నారు.

### ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కోసం..

గిరిజన విద్యార్థులు జాతీయ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని డిస్ట్రిక్ట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రేమకళ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఈ నెల 31 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఢిల్లీ నుంచి అమలు చేస్తున్న ఈ పథకాన్ని గిరిజన విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## యూనిఫాంలను సకాలంలో అందించాలి

**మహిళా సంఘాలకు అదనపు కలెక్టర్ సూచన**


భాంజీపేటలో శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

రఘునాథపల్లి, మే 17: స్కూల్ యూనిఫాంలను సకాలంలో అందించాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మహిళాసంఘాలకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లను మహిళా సంఘాల ద్వారా కుట్టించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం ఆయన భాంజీపేటలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించి మహిళా సంఘం సభ్యులతో ముచ్చటించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 3696 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలను కుట్టించి ఇచ్చే బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించినందున వాటిని సకాలంలో ఇవ్వడానికి కృషి చేయాలన్నారు. ముందు ముందు పోలీస్ శాఖతో పాటు వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశుసంక్షేమ శాఖకు సంబంధించిన సిబ్బంది యూనిఫాంలను సైతం మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో డీఆర్డీవో మొగులప్ప, ఎంపీడీవో శ్రీనివాసులు, ఐకేపీ ఏపీఎం సారయ్య, సీసీలు ఎల్లస్వామి, సంపత్, భాగ్యలక్ష్మి, వివోఏ షహనా, వివో అధ్యక్షురాలు నవనీత తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో ఆగమాగం

- ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల తడిసిన ధాన్యం
- ఆందోళనలో రైతులు.. నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి

వివరాలు 7వ పేజీలో...

## సముద్రాలను అభివృద్ధి చేస్తా

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**


కడియంకు సమస్యలు వివరిస్తున్న సముద్రాల గ్రామస్థులు

స్టేషన్‌ఘన్‌పూర్, మే 17: రానున్న రోజుల్లో సముద్రాల గ్రామాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలబెడుతానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఇమ్మడి హరిప్రసాద్ వెన్నుపూసకు శస్త్ర చికిత్స చేసుకోగా శుక్రవారం ఆయన పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కడియంకు పలు సమస్యలు వివరించారు. దేవాదుల పథకం ద్వారా అన్ని గ్రామాల ప్రజలు యేటా రెండు పంటలు పండించుకుంటున్నారని, కాని తాము కేవలం వర్షాధారంగా మాత్రమే పంటలు పండించుకుంటున్నామని వాపోయారు. ఘన్‌పూర్-పాలకుర్తి మెయిన్ కెనాల్‌కు అనుసంధానంగా ఉన్న 4ఎల్ కెనాల్‌కు మరమ్మతులు చేసి కాలువ ద్వారా సాగునీరు వచ్చేలా చూడాలని కోరారు. గ్రామం నుంచి గోపాలపురం, సూరారం గ్రామాలకు వెళ్లే రోడ్లను తారురోడ్డుగా మార్చాలని కోరారు. వెంటనే స్పందించిన కడియం ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు బెలిదె వెంకన్న, జూలకుంట్ల శిరీష్ రెడ్డి, పడిశాల సుగుణ-వెంకటేశ్వర్లు, గుండె విమల- నర్సయ్య, నేరళ్ల రమేష్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, చీమల కుమార్, వీరగోని నారాయణ, వీరగోని రాజు, కత్తుల గాలయ్య, యాదగిరి, ఓరుగంటి శ్రీనివాస్, గుండె సునిల్, గుండె మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రి పనులు పూర్తి చేయండి

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తో
- ఎంజీఎం సహా పలు హాస్పిటళ్ల తనిఖీ


సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తో

వరంగల్ మెడికల్, మే 17: పాత సెంట్రల్ జైలు ఆవరణలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను నిర్ధిష్ట గడువు డిసెంబరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తో ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ ఆర్‌వీ.కర్ణన్, జాయింట్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యలతో కలిసి ఆస్పత్రి పనుల ప్రగతిపై అధికారులతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంజీఎం, ప్రభుత్వ కంటి ఆస్పత్రి, ప్రభుత్వ సీకేఎం ప్రసూతి ఆస్పత్రి, హనుమకొండ ప్రభుత్వ ఆస్పత్రి, ప్రభుత్వ టీబీ ఆస్పత్రులలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, విభాగాలు, ఉపస్థితిలో ఉన్న ఎక్విప్‌మెంట్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలోకి మార్పుచేసే విభాగాలు తదితర అంశాలను ఆయా ఆస్పత్రుల పర్యవేక్షకులతో కూలంకషంగా చర్చించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎంజీఎం ఆస్పత్రిలోని క్యాజువాలిటీ, పీడియాట్రిక్ విభాగాలను, కేఎంసీలోని పీఎంఎస్ఎస్‌వై ఆస్పత్రి క్యాథ్‌ల్యాబ్, డయాలసిస్ విభాగాలను సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు.

## బాధితులకు బాసటగా భరోసా కేంద్రం

- సీపీ అంబర్ కిశోర్ ఝా
- అధికారులకు ప్రశంసా పత్రాల అందజేత


ప్రశంసాపత్రాలను అందజేస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

వరంగల్ క్రైం, మే 17: లైంగికదాడులకు గురైన బాధితులను వరంగల్ పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం అక్కున చేర్చుకొని వారికి అండగా నిస్తోందని సీపీ అంబర్ కిశోర్ ఝా ప్రశంసించారు. కమిషనరేట్ పరిధిలో నమోదైన లైంగికదాడుల కేసుల్లో బాధితులకు వైద్య, వసతి, ఆర్థిక, న్యాయపరంగా భరోసా కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. అలాగే ఈ కేసుల్లోని నిందితులకు శిక్ష పడేవిధంగా భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది పనితీరును అభినందిస్తూ తెలంగాణ మహిళా భద్రతా విభాగం అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు షీకా గోయెల్ జారీ చేసిన ప్రశంసాపత్రాలను సీపీ అందజేశారు. ఈ సందర్భంగా సీపీ సిబ్బందిని అభినందించి, ఇప్పటివరకు 24 కేసుల్లో బాధితులకు బాసటగా నిలవడంతోపాటు నిందితులకు శిక్ష విధించడంలో కీలకంగా నిలిచారన్నారు. అలాగే 335 మంది బాధితులకు మొత్తం కలిపి ఒక కోటి ఇరవై లక్షల రూపాయలను పరిహారం కింద అందజేశామన్నారు. మరో ఎనిమిది మందికి మొత్తం 14 లక్షల 16వేల రూపాయలను నష్టపరిహారం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ అందజేశారని సీపీ తెలిపారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో భరోసా కేంద్రం ఇన్‌స్పెక్టర్ సువర్ణ, ఎస్ఐ శ్రావణి, ఇతర సిబ్బంది నీరజ, నవ్య, సాగరిక, సుమలత, రజిత, పవిత్ర, మౌనిక ఉన్నారు.

## అకాల వర్షంతో జనం అవస్థలు

జఫర్‌గడ్, మే 17: గురువారం రాత్రి కురిసిన అకాల వర్షంతో జనం అవస్థలు పడ్డారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రాత్రి జోరు వాన కురిసింది. ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో వర్షం పడడంతో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ముగ్దుం తండాలో బానోత్ సోమ్లానాయక్ - తారమ్మ దంపతుల ఇంటి ముందు భాగం పైకప్పు (వసారా) కూలిపోయింది. వసారా కింద పడుకుని ఉన్న రెండు మేకలు చనిపోయినట్లు తెలిపారు. పలు గ్రామాల్లో ధాన్యం తడిసి పోయింది.

WANTED
PRINCIPAL & FACULTY
Faculty for U.G. Courses:
Maths, Physics, Chemistry, Data Structure, Geology, Botany, Zoology, Computers, Food & Nurician, Quality Control, Commerce, English, Sanskrit, Telugu and Competetive Examination Faculty
Faculty for P.G. Courses: M.A (English), M. Sc (Maths), M.Com., M.S.W
Wanted Admn. Officer, Accounts Officer & Telecallers
Attend Walk Interview along with Original Certificates on 18th May 2024. (Between 10.00am to 5.00 pm)
GOUTHAM DEGREE & PG COLLEGE
Affiliated to Kakatiya University
Website: gouthamcollegeswgl.com, Email: gouthamdegreecollegehnk@gmail.com
H. No. 55-1-197 (New) Bheemaram, (Beside SVS Institutions) Hanumakonda.
WANTED Mandal wise PRO'S
Ph: 9963591118, 6309591118

WANTED
SR Digi School is breaking new ground in school education with over 50 years of experience in spreading quality affordable education through institutions ranging from schools to colleges. We require the following highly motivated Teachers who can teach (STATE/CBSE) Syllabus with Zeal and commitment.
HIGH SCHOOL : MATHEMATICS, PHYSICAL SCIENCE, SOCIAL STUDIES (State/CBSE)
IIT FOUNDATION : MATHEMATICS, PHYSICS, CHEMISTRY
And also we need Vice Principals & Calligraphy Teachers
DEMO & INTERVIEW
On Sunday 19th May, 2024 from 10 am to 4 pm
SR digi SCHOOL
Experience a new joy of learning! Nursery to class X
(A part of SR Educational Academy)
Venue: SR NATIONAL HIGH SCHOOL (Block II)
Advocates Colony, Balasamudram, Hanamkonda,
M: 91602 08000, 98490 32806.
NOTE: Come along with Recent Pass Port size photograph
TELANGANA • ANDHRA PRADESH • KARNATAKA

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళవారం & శుక్రవారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ: 9985411677, 9985411676,
వరంగల్: 9985406150, 9985408173
జనగామ: 9866431354, మహబూబాబాద్: 9985418040
తొర్రూరు: 9985408003 జయశంకర్: 9985401232

# మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్‌లో ఒక గేటు ఎత్తివేత

## ఎన్‌డీఎస్‌ఏ సూచనలతో ఎట్టకేలకు కదలిక

మహదేవపూర్ రూరల్, మే 17 : కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధానమైన మేడిగడ్డ బ్యారేజీ 7వ బ్లాక్‌లో ఓ గేట్‌ను శుక్రవారం అధికారులు ఎత్తారు. 7వ బ్లాక్‌లో గతేడాది అక్టోబరులో ఓగేటు కుంగుబాటుకు గురికాగా అప్పటి నుంచి బ్లాక్‌లోని గేట్లన్ని మూసే ఉంచారు. మిగతా బ్లాకుల్లో గేట్లన్ని ఆపరేషన్‌లో ఉన్న 7వ బ్లాక్‌లో మాత్రం గేట్లను అధికారులు కదిలించలేదు.. తాజా గా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) మధ్యంతర నివేదికను విడుదల చేయడంతో స్పందించిన అధికారులు ఎట్టకేలకు ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు ఎస్‌ఈ కరుణాకర్ ఆధ్వర్యంలో బ్లాక్-7లో ఓ గేటును ఎత్తినట్లు తెలిసింది.

**ఏడు నెలలుగా కదలని గేట్లు**

గతేడాది అక్టోబరు 21న బ్యారేజీ 7వ బ్లాక్‌లోని 20వ పిల్లరు కుంగుబాటుకు గురికాగా ఆ పిల్లర్‌కు ఇరువైపులా ఉన్న 19, 21వ నంబరు పిల్లర్లు సైతం పాక్షికంగా కుంగాయి. దీంతో బ్యారేజీ వంతెనపై నుంచి రాకపోకలు నిషేధించిన అధికారులు గత ప్రభుత్వ హయాంలో మీడియాను లోనికి అనుమతించలేదు. అప్పటి నుంచి మిగతా బ్లాకుల్లో గేట్లన్ని ఆపరేషన్‌లో ఉన్నప్పటికి 7వ బ్లాక్‌లో గేట్లన్ని ఏడు నెలలపాటు మూసే ఉన్నాయి. ఈ లోగానే రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో మేడిగడ్డ బ్యారేజీ రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. అయితే అప్పటి నుంచి ఎన్‌డీఎస్‌ఏతో పాటు విజిలెన్స్, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన నిపుణలు బ్యారేజీని పరిశీలించినప్పటికి పునరుద్ధరణపై ఎలాంటి సూచనలు చేయలేదు. ఎన్‌డీఎస్‌ఏ తాజాగా ఇచ్చిన మధ్య ంతర నివేదికతో కదిలిన అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించేందుకు శుక్రవారం కుంగిన 7వ బ్లాక్‌లోని ఓ గేటును ఎత్తినట్లు తెలిసింది.. వానాకాలం సమీపిస్తుండడంతో బ్యారేజీ పునరుద్ధరణ విషయం పక్కన బెడితే ప్రస్తుతం బ్యారేజీని ఎలా కాపాడాలనే ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకే ఓ గేట్‌ను ఎత్తినట్లు సమాచారం . మరో వారం రోజుల్లో ఆ బ్లాక్‌లోని గేట్లన్నిం టిని ఎత్తి ఈ వర్షాకాలం వరదలను తట్టుకునేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై కసరత్తు ప్రారంభించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.
























# అంతా నా ఇష్టం!

- ఆర్జేడీ కార్యాలయ తరలింపునకు ఆ అధికారే అడ్డంకి
- వరంగల్‌లో సరైన భవనం, వసతులు లేవంటూ తప్పుడు నివేదికలు
- ఓ ఐఏఎస్ అధికారితో పైరవీలు చేయిస్తున్నవైనం
- విఫలయత్నాలు చేస్తున్న కార్యాలయ ముఖ్య అధికారి
- ససేమిరా అంటున్న విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి

వరంగల్ ఎడ్యుకేషన్, మే 17: దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమియలేదు.. అన్న చందంగా తయారయ్యింది వరంగల్ ఇంటర్మీడియెట్ ఆర్జేడీ కార్యాలయం తరలింపు పరిస్థితి. ఏప్రిల్ 16న విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం హైదరాబాద్‌లోని బోర్డు కార్యాలయం నుంచి వరంగల్‌కు తిరిగి ఆర్జేడీ కార్యాలయాన్ని తరలించాలని ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆఉత్తర్వులను మాత్రం ఆర్జేడీ కార్యాలయాన్ని హైదరాబాద్‌కు తరలించడంలో ప్రముఖ పాత్ర వహించిన సదరు ముఖ్య అధికారి ఖాతరు చేయడం లేదు. తన స్వలాభం కోసం 2023లో వరంగల్‌లోని ఆర్జేడీ కార్యాలయాన్ని అప్పటి బోర్డు కార్యదర్శి సహకారంతో హైదరాబాద్‌లోని ఇంటర్మీడియెట్ బోర్డు కార్యాలయంలోకి తరలించారు. అప్పటి నుంచి ఇక్కడి జూనియర్ లెక్చరర్ల పోరాటంతో తిరిగి వరంగల్‌లోనే ఆర్జేడీ కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆ ముఖ్య అధికారికి ససేమిరా వరంగల్‌కు రావడం ఇష్టం లేకపోవడంతో కార్యాలయాన్ని వరంగల్‌కు తరలించకుండా విఫలయత్నాలు చేస్తూనే ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏకంగా అప్పట్లో తనకు సహకారం అందించిన సదరు ఐఏఎస్ అధికారి పైరవీతో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో ఓ అధికారి ద్వారా కాలయాపన చేసేందుకు తీవ్రంగానే ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.

**అధికారి స్వలాభం కోసమే..**

హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న ఆర్జేడీ కార్యాలయం ముఖ్య అధికారి వరంగల్‌కు రావడం ఇష్టంలేకపోవడంతోనే గతంలోనూ ఆర్జేడీ కార్యాలయాన్ని ఇక్కడ నుంచి తరలించిందని, ప్రస్తుతం ఇక్కడకు తిరిగి రాకుండా చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వరంగల్ నుంచి వేతనం తీసుకుంటూ హైదరాబాద్‌లోని కార్యాలయంలో విధులు నిర్వర్తించడం చేస్తుండటం పట్ల అధ్యాపకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాను ఇంటి దగ్గర ఉంటూ తన పనులు చక్కపెడుతూ ఆఫీసుకు వెళ్లవచ్చుననే ధోరణితోనే తను ఈఘాతుకానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**విఫల యత్నాలు**

పట్టువదలని విక్రమార్కుడిలా సదరు అధికారి ఆర్జేడీ కార్యాలయాన్ని వరంగల్‌కు రాకుండా శతవిధాలా విఫలయత్నాలు చేస్తూనే ఉంటున్నట్లు తెలుస్తోంది. 2023లో ప్రభుత్వం అనుమతి లేకుండానే అప్పటి బోర్డు కార్యదర్శి నిబంధనలకు విరుద్ధంగా వరంగల్ ఆర్జేడీ కార్యాలయాన్ని కేవలం సదరు అధికారి స్వలాభం కోసమే తరలించారు. ఇప్పుడు వరంగల్‌కే తిరిగి ఆర్జేడీ కార్యాలయాన్ని తరలించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కావాలనే సదరు అధికారి ఇక్కడ సరైన భవన సముదాయం లేదని, వసతులు లేవని, సిబ్బంది లేదని పొంతనలేని నివేదికలు ప్రభుత్వానికి నివేదించినట్లు తెలుస్తోంది. ఆర్జేడీ కార్యాలయం తరలింపులో అప్పుడు సహకరించిన సదరు అధికారి పైరవీతో చక్రం తిప్పేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలోని ఓ అధికారిని సైతంముఖ్యఅధికారి ప్రసన్నం చేసుకొని తరలింపు కార్యక్రమాన్ని కాలయాపన చేసేలా ప్రయత్నాలు సైతం మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అయితే విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం మాత్రం ఆర్జేడీ కార్యాలయాన్ని వరంగల్‌కు తరలించాల్సిందేనని చెప్పినట్లు తెలుస్తుంది.

**వరంగల్‌లోనే ఏర్పాటు చేయాలి..**

ఓ అధికారి స్వలాభం కోసం హైదరాబాద్‌కు తరలించిన ఆర్జేడీ కార్యాలయాన్ని తిరిగి వరంగల్‌లోనే ఏర్పాటు చేయాలని అధ్యాపక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. పోరాటాలు చేసి సాధించుకున్న ఆర్జేడీ కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేయకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని వారు తెగేసి చెబుతున్నారు. ఆర్జేడీ కార్యాలయాన్ని వరంగల్ నుంచి తరలించి తిరిగి ఇక్కడకు రాకుండా అడ్డుకుంటున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కేయూలో పార్ట్‌టైమ్ అధ్యాపకుల వెట్టిచాకిరి

**కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్ట్ చేయాలని మూడు రోజులుగా ఆందోళన**



కేయూలో శుక్రవారం రాత్రి రిజిస్ట్రార్ మల్లారెడ్డి సమక్షంలో పార్ట్‌టైం అధ్యాపకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

వరంగల్ ఎడ్యుకేషన్, మే 17: కాకతీయ విశ్వవిద్యాలయంలో పార్ట్‌టైమ్ అధ్యాపకులుగా పని చేస్తున్న 120 మందిని కాంట్రాక్టు అధ్యాపకులుగా మార్పు చేయాలని డిమాండ్ చేస్తూ వర్సిటీ పార్ట్‌టైమ్ అధ్యాపకుల సంఘం మూడు రోజులుగా వర్సిటీలో ఆందోళన కార్యక్రమం చేపడుతోంది. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పని చేస్తున్న పార్ట్‌టైమ్ అధ్యాపకులు 10 నుంచి 12 పీరియడ్లు మాత్రమే బోధిస్తుంటే.. కేయూలో మాత్రం 16 పీరియడ్లు బోధిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వై.రాంబాబు, డాక్టర్ నరేందర్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్ట్‌టైమ్ అధ్యాపకులుగా పనిచేయడంవల్ల కేవలం 180 రోజులకు మాత్రమే వేతనాలు పొందుతున్నామని, కాంట్రాక్టు అధ్యాపకులుగా అప్‌గ్రేడ్ చేస్తే ప్రతీ నెల వేతనం పొందే అవకాశం ఉంటుందని వారు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కేయూలో మాత్రమే వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

కేయూ వీసీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంలో పార్ట్‌టైమ్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి.. తర్వాత నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. మూడేళ్లుగా కాలయాపన చేసి మూడు రోజుల కిందట అఫిడవిట్ తీసుకువస్తే కన్‌వర్షన్ చేస్తానని మాటిచ్చి పరిపాలన భవనానికి రాకుండా పో యాడని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లతో పార్ట్‌టైమ్ అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా మార్పు చేయలేమని దొంగమాటలు చెప్పిస్తున్నారన్నారు. ప్రభుత్వం అనుమతిస్తేనే మార్పు చేస్తామని అధికారులు చెబుతున్నారన్నారు. అయితే ఈ విషయమై విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్ర వెంకటేశంను సంప్రదిస్తే యూనివర్సిటీలో నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి నివేదిక పంపిస్తే ఆపేది లేదని ఆయన తెల్పి చెప్పిటన్లు వారు పేర్కొన్నారు. వీసీ, రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు కూర్చొని గతంలో జరిగిన ప్రక్రియకు కొనసాగింపుగా చర్యలు చేపడితే పార్ట్‌టైమ్ అధ్యాపకులకు కాంట్రాక్టు అధ్యాపకులుగా ఉత్తర్వులు జారీ చేయవచ్చునని వారు చెబుతున్నారు. మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న పార్ట్‌టైమ్ అధ్యాపకులు ఒక్క రోజు రాత్రి రిజిస్ట్రార్ చాంబర్‌లో నిద్రించి నిరసన సైతం తెలిపారు.

**వర్సిటీకి ఎమ్మెల్యే నాయిని**


పార్ట్‌టైమ్ అధ్యాపకుల ఆందోళన నేపథ్యంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శుక్రవారం రాత్రి కేయూకు చేరుకున్నారు. పార్ట్‌టైమ్ అధ్యాపకుల సమస్యలను తెలుసుకుని వెంటనే రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డిని పిలిపించారు. సమస్యను పరిష్కరిస్తామని హామీఇచ్చారు.



రిజిస్ట్రార్ మల్లారెడ్డితో మాట్లాడుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం నాయకులు

## ఎమ్మెల్సీ ఎన్నిక కాంగ్రెస్ కో-ఆర్డినేటర్‌గా అజ్మతుల్లా హుస్సేనీ


హనుమకొండ సిటీ, మే 17: వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నిక క్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్‌గా రాష్ట్ర వక్ఫ్‌బోర్డుచైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ నియమితులయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు ఈ మేరకు నియామకాన్ని ఖరారు చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జీగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి వ్యవహరిస్తారు.



# ఇంటిదొంగలపై చర్యలు లేనట్టేనా..?

**ఇనుప సామగ్రి దొంగలపై చర్యలు తూచ్ • కాగితం రాయించడంతోనే సరి**

**ప్రతీ చోరీ వెనుక కొందరు బల్దియా అధికారుల హస్తం?**





తప్పు చేసినట్టు పత్రాలు రాసిచ్చిన సిబ్బంది

వరంగల్ కార్పొరేషన్, మే 17: ఇంటి దొంగలను ఈశ్వరుడైనా పట్టలేడు అన్నట్టు.. బల్దియా ఇంటి దొంగలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నా చర్యలు లేకుండాపోయాయి. నగర పాలక సంస్థలో కొన్ని విభాగాల్లో పని చేసే పీహెచ్ వర్కర్లు, జవాన్లు, సిబ్బంది పట్ట పగలే యథేచ్ఛగా దొంగతనాలు చేస్తున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. నెల వ్యవధిలోనే బాలసముద్రంలోని వెహికిల్ షెడ్డులో జేసీబీ నుంచి చోరీ చేసిన డీజిల్, అదే షెడ్డులో చోరీకి గురైన ట్రాక్టర్ డబ్బా, ఇంకా చాలా ప్రాంతాల్లో స్వచ్ఛ ట్రాక్టర్‌లు, స్వచ్ఛ ఆటోల నుంచి బ్యాటరీల చోరీలు, వాహనాలకు టైర్లు, విలువైన సామగ్రి సొంత శాఖలో పని చేస్తున్న వారే దొంగిలించినా అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇవే కాక చాలా ప్రాంతాల్లో బల్దియా సామగ్రి అడ్డదారిలో పక్కదారి పడుతోందనే ఆరోపణలున్నాయి. ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసే జరుగుతోందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఏఈలు, డీఈలు, ఈఈల అండదండదండలతోనే సొంత శాఖలో చోరీల పరంపర కొనసాగుతోందని తెలుస్తోంది. చాలాకాలంగా చోరీలు జరుగుతున్నా కమిషనర్, వింగ్ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి.

**చర్యలు శూన్యం**

గ్రేటర్ వరంగల్ 23వ డివిజన్ కొత్తవాడ సమీపంలోని ఆటోనగర్ ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ నుంచి ఇద్దరు ప్రైవేటు జవాన్లు, ఒక ట్రాక్టర్ డ్రైవర్ ఇనుప పైనులను చోరీ చేసి ఆటోనగర్‌లో విక్రయించి పట్టుబడ్డ విషయం తెలిసిందే. ఈ ఘటనపై సంబంధిత వింగ్ అధికారులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా సీరియస్ అయినట్లు సమాచారం. వారిపై దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకుని వేటు వేయాలని ఆదేశించినట్టు తెలిసింది. కానీ శానిటేషన్ విభాగంలో చాలాకాలంగా డిప్యూటేషన్‌పై పని చేస్తున్న శానిటరీ సూపర్‌వైజర్ చక్రం తిప్పినట్టు తెలిసింది. ఇద్దరు జవాన్లు, ఒక ట్రాక్టర్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవద్దని ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. కాగా గురువారం ఇద్దరు జవాన్లతో పాటు ఒక ట్రాక్టర్ డ్రైవర్‌ను 23వ డివిజన్‌లోని ఏరియా కార్యాలయానికి పిలిచి తప్పు చేసినట్టు ఓ పేపర్‌ను రాయించుకున్నారు. ఇదంతా ఓ సూపర్‌వైజర్ కనుసన్నల్లో జరిగినట్టు తెలిసింది.

**అధికారుల హస్తం**

వెహికల్ షెడ్డు, నిల్వ ఉంచిన విలువైన ఇనుప పరికరాలతోపాటు బల్దియా ప్రధాన కార్యాలయంతోపాటు కాశిబుగ్గ, కాజీపేట సర్కిల్ కార్యాలయాల్లో జరిగే ప్రతీ దొంగతనం వెనుక ఆయా విభాగాల కింది స్థాయి అధికారుల పాత్ర ఉన్నట్టు విచారణలో వెలుగులోకి వచ్చింది. అధికారులు చిరు ఉద్యోగులను ఎరగా వేసి చోరీలు చేయిస్తున్నట్టు తెలిసింది. ఈ వరుస చోరీలపై కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరీ.


మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లో మున్నేరు అనకట్ట నుంచి ప్రవహిస్తున్న వరదనీరు


కాశీబుగ్గ మునిసిపల్ సర్కిల్ కార్యాలయం ముందు నిలిచిన వర్షపునీరు

# అకాల వర్షాలతో ఆగమాగం

● తడిసిన ధాన్యం ● చేతికొచ్చిన పంట నేల పాలు ● ఆందోళనలో రైతులు ● నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి

మహబూబాబాద్ అగ్రికల్చర్/ గిర్మాజీపేట/ కరీమాబాద్, మే 17 : ఉమ్మడి వరంగల్ జిల్లాలో గురువారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడటంతో ఎగువప్రాంతాల నుంచి వచ్చిన వరదతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా గార్ల, కురవి, మహబూబాబాద్, బయ్యారం, నెల్లికుదురు, నర్సింహులపేట, దంతాలపల్లి, మండలంలో భారీ వర్షం కురిసింది. గార్ల వద్ద పాకాల చెక్‌డ్యాంపై నుంచి నీటి ప్రవాహం ఉధృతంగా వస్తుండటంతో వాగు అవతలివైపు ఉన్న తొమ్మిది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రాంపురం, కొత్తతండా, పులిగట్టుతండా, మద్దివంచ, రాము తండా, ఉన్నాతండా, బోడతండా, లింగ్యతండా, గొల్లచర్ల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలు అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి రావాలంటే రైల్వేట్రాక్ బ్రిడ్జిపై నుంచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. పలు వాగుల్లో నీటి ప్రవాహానికి బయ్యారం పెద్ద చెరువులోకి ఉదయం 8 గంటల వరకు 6 అడుగుల మేరకు నీరు చేరింది. డోర్నకల్‌లో మున్నేరు వాగుకు జలకళ సంతరించుకుంది. తొర్రూరు, మహబూబాబాద్ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, మొక్కజొన్నలు తడిసి రైతులు నష్టపోయారు. మహబూబాబాద్ మండలంలోని గాంధీపురంలో కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిపోయింది. భాస్కర్, వెంకన్న, లక్ష్మి అనే రైతుల వరదనీటికి కొట్టుమేరకు కొట్టుకుపోయాయి. 20 రోజుల కిందట గాంధీపురం ధాన్యం కొనుగోలు కేంద్రానికి కొంతమంది రైతులు ధాన్యం తీసుకువచ్చారు. కొనుగోలుదారులు తేమ ఉందనే కారణంతో వడ్లను కొనుగోలు చేయలేదు. ఈలోగా ధాన్యంపై టార్పాలిన్‌లు కప్పుకున్నప్పటికి వరదనీటికి తడిసిపోయి కొంత మేర కొట్టుకుపోయింది. తడిచిన ధాన్యాన్ని ఖరీదు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డుపైకి వచ్చి ధర్నా నిర్వహించారు. దంతాలపల్లి మండలంలోని ఓ చెరువు కట్టకు బుంగ పడింది. మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. 1,122.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, సగటున 62.4 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది.

మరోవైపు వరంగల్, హనుమకొండ నగరాల్లో గురువారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. నగరంలోని బల్దియా కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయం రోడ్డు జలమయమవడంతో ప్రధాన రహదారిపై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. డ్రేనేజీ కాలువ పూడుకపోవడంతో వర్షం నీరుతో పాటుగా డ్రైనేజీ నీరు రోడ్డుపైకి చేరడంతో సర్కిల్ కార్యాలయం ముందు ప్రధాన రహదారి పూర్తిగా జలసంద్రంగా మారింది. అండర్ రైల్వేగేటు ప్రాంతంలోని 40వ డివిజన్ ఉర్సు గుట్ట వద్ద గల డీకే నగర్, 42వ డివిజన్ రంగశాయిపేటలోని తెలంగాణ కాలనీలు నీటమునిగాయి. ఈ ప్రాంతాల్లో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షపునీరు బయటికి వెళ్లే అవకాశం ఏక కాలనీలోనే వర్షపునీరు నిలిచింది. దీంతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. పాతబీటు బజార్, కొత్తవాడలోని నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది.

### తడిసిన వేలాది క్వింటాళ్ల ధాన్యం

భూపాలపల్లి(ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో గురువారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు భారీగా పంట నష్టం వాటిల్లింది. భూపాలపల్లి జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడిసి ముద్దవ్వడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. జిల్లాలోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మల్హర్, ములుగు జిల్లాలోని ఏటూరునాగారం, మంగపేట, గోవిందరావుపేట మండలాల్లో అకాల వర్షం కారణంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచిగపోగా.. భారీ ఈదురుగాలుల కారణంగా కోత దశలో ఉన్న వరి పంట చేలలోనే నేల వాలిపోయింది. వడ్లు నేల రాలి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది. కాటారం మండలంలో అమ్మకం కోసం తెచ్చిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిచి మొలకెత్తింది. ఇప్పటివరకు అధికారిక గణాంకాల ప్రకారం భూపాలపల్లి జిల్లాలో మొత్తం 4,360 ఎకరాలలో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు తేల్చారు. ఇక కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు 23 వేల క్వింటాళ్ల ధాన్యం తీసుకురాగా, మరో 26 వేల క్వింటాళ్ల వరకు అమ్మకం కోసం కొనుగోలు కేంద్రాల్లో నిలువ ఉంచారు. ప్రస్తుతం కొనుగోలు చేసిన, అమ్మకం కోసం తెచ్చిన ధాన్యమంతా తడిచి ముద్దయింది. ఇంకా వర్షాలు కురుస్తుండడంతో తడిసిన ధాన్యాన్ని అరబెట్టే పరిస్థితి కూడా లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ములుగు జిల్లాలోనూ పలు మండలాల్లో వరి నేలమట్టమైంది. కల్లాల్లో ధాన్యం తడిసి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భూపాలపల్లి జిల్లాలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు సేకరించిన గణాంకాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా 20.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లాలో అత్యధికంగా గణపురం మండలంలో 47.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా ములుగు జిల్లాలో 21 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదు కాగా అత్యధికంగా ములుగు మండలంలో 48. 4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

మల్హర్ మండలం తాడిచర్ల కొనుగోలు కేంద్రం చుట్టూ చేరిన వర్షపు నీరు



గణపురం శివారులో పంటచేలులోనే మొలకెత్తిన ధాన్యపు గింజలు

# రైతన్నకు ఎంత కష్టం

● హనుమకొండ జిల్లాలో చేతికొచ్చిన పంట నష్టం ● లబోదిబోమంటున్న అన్నదాతలు

హనుమకొండ, మే 17 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లాలో గత 24 గంటల్లో సరాసరి 35.7 మి.మీ. వర్షం పడింది. ఈ సమయంలో సాధారణ వర్షపాతం 06 మి.మీ. కన్నా 35.1 మి.మీ. ఎక్కువ. జిల్లాలోని అన్ని మండలాల్లో వర్షం పడింది. ఐనవోలు మండలంల అత్యధికంగా 84.6 మి.మీ. వర్షం పడింది. భీమదేవరపల్లిలో 7.8 మి.మీ., వేలేరులో 5.8 మి.మీ., ఎల్కతుర్తిలో 25.8 మి.మీ., కమలాపూర్‌లో 12 మి.మీ., హసన్‌పర్తిలో 47.1 మి.మీ., ధర్మసాగర్‌లో 20.7 మి.మీ., కాజీపేటలో 65.8 మి.మీ., హనుమకొండలో 67.3 మి.మీ., పరకాలలో 22 మి.మీ., దామెరలో 30.4 మి.మీ., ఆత్మకూరులో 53.9 మి.మీ., శాయంపేటలో 30.6 మి.మీ., నడికూడలో 26.2 మి.మీ. వర్షపాతం రికార్డయింది.


పరకాల మండలంలో అకాల వర్షానికి తడిసిన ధాన్యం

### రైతుల ఇక్కట్లు

వానల నుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. వేసవిలో లోక్‌సభ ఎన్నికల కారణంగా ధాన్యం కొనుగోలులో కొంత అంతరాయం కలిగింది. ఆ జాప్యం ఇప్పుడు రైతులను తీవ్రంగా దెబ్బతీస్తోంది. గురువారం ఐనవోలు మండలంలో అత్యధికంగా వర్షపాతం నమోదు కాగా, మిగతా మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. వర్షంతో పాటు ఈదురుగాలులు బలంగా వీస్తుండడంతో ధాన్యం కొట్టుకుపోతోంది.

### పరిశీలిస్తున్నాం...

అయితే వ్యవసాయ శాఖ అధికారులు వాదన మరో విధంగా ఉంది. అకాలవర్షం వల్ల కొన్ని చోట్ల పంటకు నష్టం జరిగిన మాట వాస్తవమే కానీ.. అంత తీవ్రంగా లేదంటున్నారు. జిల్లాలో 85 శాతం మేరకు కోతలు పూర్తయ్యాయని, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం కూడా జరిగిందని చెబుతున్నారు. అయితే ఆలస్యంగా వరినాట్లు వేసిన కొన్ని చోట్ల మాత్రం కోతకు సిద్ధంగా ఉన్న పంట కొంత మేరకు దెబ్బతిన్నదని అంటున్నారు. అకాల వర్షంవల్ల పంటలకు జరిగిన నష్టంపై ఆరా తీస్తున్నామని చెబుతున్నారు. నష్టం ఎక్కువ ఉంటే వివరాలను ప్రభుత్వానికి అందచేస్తామంటున్నారు.

### పరిహారం చెల్లించాలి

అకాల వర్షం వల్ల దెబ్బతిన్న తమ పంటలకు, తడిసిన ధాన్యానికి పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షం వల్ల చేతికొచ్చిన పంట నేలపాలైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్లాల్లో, రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని ఇంకా ఒకటీ రెండు రోజుల్లో అమ్మకానికి తీసుకువెళతామనుకుంటున్న తరుణంలోనే అకాలవర్షాలతో అంతా తుడిచిపెట్టుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.

### తడిసిన ధాన్యం

ఐనవోలు: అకాల వర్షానికి రైతుల ధాన్యం రాశులు తడిసిపోయాయి. కొండపర్తి, వనమాల కనపర్తి, వెంకటాపురం, ఒంటిమామిడిపల్లి, గర్మిళ్లపల్లి, ముల్కలగూడెం, ఐనవోలు తదితర గ్రామాల్లో రైతులు నూర్పిడి చేసిన ధాన్యాన్ని విక్రయించేందుకు రాశులు పోశారు. అకాల వర్షానికి వరద నీరు రాశుల అడుగు భాగంలోకి వెళ్లడంతో ధాన్యం తడిసి మొలకెత్తే పరిస్థితి తలెత్తింది. కొన్ని చోట్ల వరదనీటికి ధాన్యం కొట్టుకపోయింది. రైతులు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టే ప్రయత్నంలో ఉండగా వర్షపు జల్లులు వస్తుండడంతో రైతులు ఇబ్బందులకు గురైయ్యారు. సన్నరకం ధాన్యం ధరను దొడ్డురకం క్వింటాల్‌కు రూ.2240 కంటే తక్కువగా కొనుగోలు చేస్తుండడంతో రైతులు ధాన్యం విక్రయించకుండా రాశులు పోసుకొని ధర పెరుగుదల కోసం ఎదురు చూస్తున్నారు. ఇంతలో అకాల వర్షాలు వచ్చి రైతులను ఆర్థికంగా నష్టపరుస్తున్నాయని రైతులు వాపోయారు. యాసంగి సీజన్ ప్రారంభసమయంలో సన్నరకం ఆర్‌ఎన్‌ఆర్ రకం క్వింటాల్‌కు రూ.2800 ధర పలికింది ఇప్పుడు క్వింటాల్‌కు రూ.2400 అనడంతో రైతులకు ధాన్యం విక్రయించడానికి ఇష్టపడక రాశులు పోసుకొని ధర పెరుగుదల కోసం ఎదురుచూస్తున్నారు.


వనమాలకనపర్తి-కొండపర్తి గ్రామాల మధ్య రోడ్డుపై తడిసి పోయిన ధాన్యం రాశి


పెద్దాపురంలో అకాలవర్షానికి దెబ్బతిన్న ఓ రైతు వరి పొలం


మంత్రి తుమ్మలకు పుష్పగుచ్చం అందచేస్తున్న మార్నేని రవీందర్‌రావు తదితరులు


## మంత్రి తుమ్మలను కలిసిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ రవీందర్‌రావు

హనుమకొండ సిటీ, మే 17: రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఖమ్మం, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, హైదరాబాద్ డీసీసీ బ్యాంక్ చైర్మన్లతో కలిసి మంత్రి తుమ్మలను రవీందర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందచేశారు. శాలువాతో సన్మానించారు. బ్యాంక్ అభివృద్ధి, రైతుల రుణమాఫీ తదితర అంశాలను ఈ సందర్భంగా మంత్రి తుమ్మలతో చర్చించారు. వరంగల్ డీసీసీ బ్యాంక్ ప్రగతి, పీఏసీఎస్‌ల అభివృద్ధి, వివిధ వర్గాలకు రుణాలు తదితర అంశాలను రవీందర్‌రావు ప్రత్యేకంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వివరించారు.

## రైలులో ఆరుగురు బాలకార్మికుల పట్టివేత

కాజీపేట, మే17: రైలులో తరలిస్తున్న ఆరుగురు బాల కార్మికులను ఆర్పీఎఫ్ సిబ్బంది చైల్డ్‌లైన్‌కు అప్పగించారు. కాజీపేట ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం. సంజీవరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దానాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే దానాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో యూపీ, బీహార్‌ల నుంచి బాలకార్మికులను తరలిస్తున్నారన్న సమాచారంతో శుక్రవారం రాత్రి తనిఖీలు చేయగా ఆరుగురు బాలురులను, వారిని తరలిస్తున్న నలుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బాల కార్మికులను చైల్డ్‌లైన్ అప్పగించి బాలురను తరలిస్తున్న ముఠాను రైల్వే పోలీసులకు అప్పగించినట్లు ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం. సంజీవరావు తెలిపారు.

## ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకనే గెలిపించాలి


సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి గుగులోత్ రాజునాయక్

వరంగల్ ఎడ్యుకేషన్, మే17: వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకనే గెలిపించాలని అభ్యర్థి గుగులోత్ రాజు నాయక్ అభ్యర్థించారు. శుక్రవారం యూనివర్సిటీ ఎస్డీఎల్‌సీఈ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజునాయక్ మాట్లాడారు. విద్యారంగ సమస్యలు, నిరుద్యోగుల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ప్రధాన ఎజెండాగా పాలకవర్గాలను ప్రశ్నించే గొంతుకనవుతానన్నారు. పాలకవర్గాలన్నీ ఎప్పటికప్పుడు విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. పదవుల కోసం బ్లాక్‌మెయిల్ చేస్తున్న వారిపట్ల విద్యావంతులైన వారందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి గెలిపించాలని కోరారు. కేయూలోని పలు విద్యార్థి సంఘాలు ఆయనకు మద్దతును ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో టీజీవీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేడ రంజిత్‌కుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి కేయూ జేఏసీ వ్యవస్థాపక సభ్యులు విజయ్ ఖన్నా, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ వేదిక కన్వీనర్ వెంకటేశ్వర్లు, యూనివర్సిటీ గిరిజన శక్తి ఇంచార్జీ బానోత్ దేవేందర్, బహుజన దళిత సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు నేరేళ్ల ప్రశాంత్, భద్ర, నరసింహ, ప్రదీప్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలి

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతకుమారి

హనుమకొండ కలెక్టరేట్, మే17: ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతకుమారి సూచించారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ధరణిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా జిల్లాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న పనులు, చేపట్టనున్న పనులపై ఈసందర్భంగా శాంతకుమారి కలెక్టర్లతో చర్చించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం శాంతకుమారి మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల్లో నాణ్యత ఉండాలని, డ్యూయల్ డెస్క్‌లు, పెయింటింగ్ పనులు ఎక్కువ కాలం మన్నికగా ఉండేలా సంబంధిత ఏజెన్సీలు పాఠశాలల్లో సమకూర్చే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజావాణికి ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ధరణికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి కలెక్టర్లు చొరవ తీసుకుని వాటిని పరిష్కరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని పట్టణ ప్రాంతంలోని రెండు మండలాల పరిధిలో ఉన్న పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులను మెప్మా ఆధ్వర్యంలోని ఏడు ఎస్‌హెచ్‌జీ బృందాలకు కుట్టడానికి అందించామన్నారు. డీఆర్‌డీఏ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టి అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న శాంతకుమారి, పాల్గొన్న కలెక్టర్ సిక్తా పట్నాయక్


ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, జడ్పీ సీఈఓ విద్యాలత, డీఆర్‌డీఓ నాగ పద్మజ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మీతోపాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మైనర్లు జువైనల్ హోంకు తరలింపు

హనుమకొండ టౌన్, మే17: వాహన తనిఖీల్లో పట్టుబడ్డ 13 మంది మైనర్లను జువైనల్ హోమ్‌కు తరలించినట్లు హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షూకూర్ తెలిపారు. శుక్రవారం వారిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రమేశ్ ఒక్క రోజు జువైనల్ హోమ్‌కు తరలిస్తూ తీర్పు ఇచారు. అలాగే నిబంధనలు ఉల్లఘించిన పలువురు వాహనదారులకు జరిమానా ఆయన విధించినట్లు తెలిపారు.. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 11 మందికి రూ 18,300, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడ్డ ఏడుగురికి రూ 4,600 జరిమానా విధించినట్లు తెలిపారు.

# ఎన్పీడీసీఎల్‌లో ఏసీబీ కలకలం

● లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అశ్వరావుపేట ఏఈ ● ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఉద్యోగుల్లో వణుకు



హనుమకొండ టౌన్, మే17: ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటుకు లంచం తీసుకుంటూ అశ్వరావుపేటలో ఏఈ పట్టుబడటం ఎన్పీడీసీఎల్‌లో కలకలం రేపుతోంది. ఎన్పీడీసీఎల్ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో ఓ రైతు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు మీ సేవా కేంద్రంలో చలానా రూపంలో రూ.లక్ష విద్యుత్ శాఖకు చెల్లించారు. అయినప్పటికీ రైతు దగ్గర ఏఈ ధరావత్ శరత్ డబ్బులు డిమాండ్ చేసి లంచం తీసుకుంటూ గురువారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యుత్‌శాఖలోని లంచగొండి ఉద్యోగులకు గుబులు పట్టుకుంది.

ఎన్పీడీసీఎల్ పరిధిలో ఐదు ఉమ్మడి జిల్లాల కేంద్రంగా 17 సర్కిల్స్ ఉండగా, హనుమకొండలోని కార్పొరేట్ కార్యాలయం నుంచి పరిపాలన కొనసాగుతోంది. వ్యవసాయ భూముల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు, అపార్ట్‌మెంట్స్ నిర్మాణం, ఇండిపెండెంట్ గృహ సముదాయాలు, రిసార్ట్స్ నగర శివారుల్లో వెంచర్స్ ఏర్పాటుతో విద్యుత్ కనెక్షన్స్ పెరిగాయి. ఇదే అదునుగా భావించే కొంత మంది అవినీతి అధికారులు.. అందిన కాడికి దండుకొని గుట్టుచప్పుడు కాకుండా జేబుల్లో వేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. కాకపోతే గుట్టుచప్పుడు కాకుండా బాధితుల నుంచి గుంజుతుండటంతో వెలుగులోకి రాక దర్జాగా రెండు చేతుల సంపాదించి ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే అశ్వరావుపేట ఘటనతో అలాంటి వారి గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయి. తమ దాకా ఏసీబీ అధికారులు రాకుండా ముందే అప్రమత్తం అవుతున్నట్లు తెలుస్తోంది.

### రెండేళ్ల తర్వాత ఏసీబీ దాడులు

ఎన్పీడీసీఎల్ పరిధిలోని కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి డీఈ రెండేళ్ల కిందట రైతు నుంచి రూ.18వేలు లంచం తీసుకుంటూ పట్టుబడటం అప్పట్లో ఎన్పీడీసీఎల్‌లో కలకలం రేపింది. రెండేళ్ల నుంచి ఇప్పటి వరకు ఎలాంటి దాడులు లేకపోవడంతో చాపకింద నీరులా కొంత మంది అవినీతి అధికారులు తమ దందాను కొనసాగించినట్లు చర్చ జరుగుతోంది. అశ్వరావుపేట ఘటన తర్వాత ఉమ్మడి వరంగల్ కేంద్రంగా విద్యుత్ శాఖలోని అవినీతి అధికారులపై ఏసీబీ దాడులు జరగొచ్చని ఎన్పీడీసీఎల్‌లో ఉద్యోగుల మధ్య చర్చ జరుగుతుండగానే కొంతమంది అవినీతి అధికారులు తమ దందాను బయటికి పొక్కకుండా ముందుగానే జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం.

కాగా, బాధితులు బయటికొచ్చి నిర్భయంగా చెబితేనే అవినీతి అధికారుల బాగోతం బట్టబయలవుతుందని అవినీతిని వ్యతిరేకించే వ్యక్తులు అంటున్నారు. అలాగే ఏసీబీ అధికారులు ఉమ్మడి వరంగల్ జిల్లాపై దృష్టి సారిస్తే విద్యుత్‌శాఖలోని అవినీతి అధికారులు, ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన అధికారుల చిట్టా వెలుగులోకి వస్తాయని అంటున్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తులు

వరంగల్ కలెక్టరేట్, మే 17: బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 1, 5వ తరగతుల్లో ప్రవేశాలకు షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు సంబంధిత సహాయ సాంఘిక సంక్షేమ అధికారి నుంచి దరఖాస్తులు పొంది మార్చి 7వ తేదీలోగా అందజేయాలని ఆమె పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 93463 74583, 95500 78045, 97011 98330, 89195 53026 సెల్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## నిరుద్యోగ యువతులకు ఉచిత శిక్షణ

హసన్‌పర్తి, మే 17: నిరుద్యోగ యువతులకు భారతీయ స్టేట్ బ్యాంకు-గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ, బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్స్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ మాధురి తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన యువతులు మాత్రమే అర్హులన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి, చదువు మధ్యలో ఆపేన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ నెల రోజులు ఉంటుందని, శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం యోగ్యతా సర్టిఫికెట్స్ అందజేయనున్నట్టు తెలిపారు.

ఈనెల 20 నుంచి కుట్టు శిక్షణ, జూన్ 10 నుంచి బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు హనుమకొండ మండలం హసన్‌పర్తిలోని సంస్కృతీ విహార్‌లో గల ఎస్‌బీఐ-ఆర్‌ఎస్‌ఈటీఐ నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 97040 56522, 98493 07873, 62812 60878, 99491 08934 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ టౌన్, మే17: విద్యుత్ సబ్‌స్టేషన్స్ మరమ్మతుల దృష్ట్యా గోపాల్‌పూర్, కేయూసీ, యాదవనగర్, సోమిడి, వడ్డెపల్లి, న్యూశాయంపేట సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా జరగదని హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. అదేవిధంగా మచిలీబజార్, ఆర్‌ఈసీ, రాంపూర్, మడికొండ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, నక్కలగుట్ట పరిధిలో ఉదయం 7.30 నుంచి 9.30 వరకు, బాలసముద్రం సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా జరగదని డీఈ పేర్కొన్నారు.

### వరంగల్ డివిజన్‌లో..

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వరంగల్ డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయం పరిధిలోని అజంజాహిమిల్స్, స్టేషన్‌రోడ్డు, ఫోర్ట్ రోడ్డు, శంభునిపేట, ఉర్సు, దేశాయిపేట, కేఎంసీ సబ్‌స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరా జరగదని డీఈ శంకేసి మల్లికార్జున్ తెలిపారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



తరిగొప్పులలో మాట్లాడుతున్న తీర్మార్ మల్లన్న టీం జిల్లా ఇన్‌చార్జి అఖిల్ పాషా

తరిగొప్పుల/నర్మెట, మే 17: ఖమ్మం - వరంగల్ - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మల్లన్న టీం జిల్లా ఇన్‌చార్జి అఖిల్ పాషా పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం తరిగొప్పుల, నర్మెట మండల కేంద్రాల్లో పర్యటించారు. కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ నెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి గంప గుత్తగా పడేలా కార్యకర్తలు పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల కాంగ్రెస్ నాయకులు వగలబోయిన యాదగిరి, పండుగ కనకయ్య, గోరంతల వీరన్న, దామెర లూక, బ్యుంగిమఠం శివ కుమార్, ఎర్రవెల్లి పోషయ్య, నాం శ్రీనివాస్, ఇరుమల్ల సమ్మయ్య, శెట్టి సదయ్య, యాకూబ్ పాషా, చెన్నూరి మహేందర్, ఎడ్ల నవీన్, దామెర ప్రసాద్‌తో పాటు నర్మెట మండల నాయకులు లక్ష్మీనారాయణ, భూక్య జయరాం, ప్రజ్ఞాపురం శ్రీధర్, కూకట్ల చంద్రమౌళి, పరీదుల యాదయ్య, కాలువ అశోక్, సారాబు మధు, వల బోజు శ్రీనివాస్, కాశెట్టి బాలనర్సింహులు, గొట్టె రాజశేఖర్, స్వామి పాల్గొన్నారు.

## 'గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని ఆదరించాలి'



పాలకుర్తిలో మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి

పాలకుర్తి, మే 17: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రభారీ కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీగా ప్రేమేందర్‌రెడ్డిని గెలిపిస్తే మండలిలో నిరుద్యోగులు, విద్యార్థుల పక్షాన పోరాడతారని అన్నారు. ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. సమావేశంలో నాయకులు పూసాల శ్రీమాన్, దొంగరి మహేందర్, కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, సోమన్న, సాయిని ఝాన్సీ, సురేందర్, నవీన్‌రెడ్డి, సురేష్, రవి, ఉపేందర్, సత్తెన్న తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ సన్నాహక సమావేశానికి తరలిరండి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి

జఫర్‌గఢ్, మే 17: ఈనెల 27న జరగబోయే వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా శనివారం మడికొండలో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పి.జయపాల్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి హాజరవుతారని, మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఈ సమావేశానికి పట్టభద్రులు, పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.





**WANTED**

★ We are Recruiting Experienced / Fresher Teachers to Teach for the Classes KG to 10 (E/M) for all subjects and Non-Teaching Staff. Quali : Good Spoken English and Passion for Teaching. Interviews @ 18-05-2024 from 9:00 am to 5:00 pm. Cont : ABHYASA THE SCHOOL, Ganesh Nagar, Shambunipet, Warangal. Cell : 9989398399, 8885398399

AJW-188096

**WANTED TEACHERS**

★ Physical Science, Maths, Biology, Primary Eng & EVS, PET, Bus Drivers / Cleaners, Sweepers and Hostel Wardens. Cont : Saketha High School. Cell : 9246417889, 7207211007

AJW-159779

**WANTED TEACHERS**

★ Wanted Teacher to Teach 7th to 10th Bilogy & English. From 1st to 6th All subjects. English Fluency is must. Ratnam High school, Rangashaipet, Warangal. Ph : 9441412898

AJW-188097

**WANTED**

★ We require a well - experienced Teacher for English and Science. for high school. Please Contact : 8897017717

AJW-3088

**WANTED**

★ వార్డ్ బాయ్స్ & ఆయాలు కావలెను. హన్మకొండ కిషన్‌పుర, నయీంనగర్ హాస్పిటల్స్‌లో పని చేయుటకు సంప్రదించండి : 8 గంటల డ్యూటీ. సెల్: 7702686277, 9346988559

AJW-7098

**సెక్యూరిటి గార్డ్స్ కావలెను**

★ మహబూబాబాద్, హంటర్ రోడ్, గోపాల్‌పూర్ నందు గల SHOW ROOMS నందు సెక్యూరిటి గార్డ్స్ వెంటనే కావలెను. జీతం రూ॥ 10,000/- to 15,000/- ESI, EPF సం.ప్ర॥ 8978459111, 6309922608

AJW-0380

**కావలెను**

★ హైదరాబాద్‌లోని ఇంటిలో వంట, ఇంటి పని చేయుటకు భార్య, భర్తలు జంట కావలెను. వసతి + జీతం ఇవ్వబడును. సంప్ర॥ 8186845476.

AJW-2222

**కావలెను**

★ హోటల్ థౌసండ్ పిల్లర్స్ బాలసముద్రం రోడ్డు, హన్మకొండలో పని చేయుటకు అనుభవం కలిగిన స్టీవార్డ్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కిచన్ క్లీనింగ్ (KST) కావలెను. బయోడేటతో సంప్రదించగలరు. సెల్ : 9182056622/33

AJW-27555

**కావలెను**

★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 8374272245.

AJV_192817

**LAND FOR SALE**

★ హన్మకొండ అదాలత్ సెంటర్‌కు 10 కి.మీ.లు GHMC పరిధిలో గల అమ్మవారిపేట గ్రామంలో 44 గుంటల భూమి అమ్మబడును. Clear Title, తెలంగాణ పాస్‌బుక్ రైతుబంధు గలది. సంప్ర॥ 9948279266

AJW-159694

**FARM PLOTS FOR SALE**

★ ORR కి 400 మీటర్ల దూరంలో కాజీపేట దగ్గరలో 6 పండ్ల మొక్కలతో ప్లాట్లు కలవు. గజం కేవలం రూ॥ 7500/- మాత్రమే. పూర్తి వివరాలకు : 9553182182, 9502530830

AJW-188049

**ప్లాట్లు అమ్మబడును / కొనబడును**

★ ఉమ్మడి వరంగల్‌లో KUDA Plots, వ్యవసాయ భూములు, కమర్షియల్ బిల్డ్స్, ఇళ్లు కొనాలన్న, అమ్మాలన్న TR రియల్ ఎస్టేట్ Property Show కి రండి. Here 100% క్లియర్. సంప్ర॥ సిరి - 9866864866

AJW-7097

**COMMERCIAL SPACE FOR RENT**

★ 2250 Sft Fully Furnished Office space for rent, 2nd Floor, 20 Rs/Sft NGOs Colony Main Road, Near Sumangali Function Hall. Contact : + 91-9849155229/9502299500

AJW-721

**TUITIONS**

★ Tuitions for Inter, B.Tech and Diploma regular/Backlog Students. Home tution also Available. 100% Pass Assistant Course. Kaleshwari Institute of Maths & Science. M.G. Road, Wgl. Ph : 9032857572, 8186050481

AJW-188094

**లాస్ట్ ఛాన్స్ అక్టోబర్ పరీక్షల్లో**

★ ఓపెన్ 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, పీజీ, 100%పాస్ గ్యారంటీతో పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి. ఫైన్‌తో లాస్ట్ డేట్ 20/5/2024. ఫోన్: 8019383310

AJH-002326

**మీ ఇంట్లోనే మీ ఆరోగ్యం**

★ గుండె, కిడ్నీ, మధుమోహం, కీళ్లనొప్పులు, ఇతర నియంత్రణలకు ఫుట్ ప్యాడ్ 10 రకాల మసాజ్ కిట్ ద్వారా మీ ఇంట్లోనే పూర్తి సమస్యలకు పరిష్కారం. ఫ్రీ హోం డెలివరి. సెల్ : 9440798682

AJW-188095

**CHANGE OF NAME**

★ I, THATIPELLY MADHUKAR (Old Name) H.No. 16-1-26/A/3, Opp : Water Tank, Shanthi Nagar, Warangal Dist-506002. T.S. have changed my name as THATIPALLY MADHUKAR (New Name) S/o. THATIPALLY HARINATH BABU for all purposes.

AJW-5890

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

**ప్రకటనల కొరకు సంప్రదించండి**

హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232


# 'ఆదర్శ' విద్య.. పేదల భవితకు భరోసా

- ఇంటర్‌లో ప్రవేశాలకు ఈనెల 31 గడువు
- జిల్లా ఆదర్శ కళాశాలల్లో 1,280 సీట్లు
- ప్రైవేట్‌కు దీటుగా విద్యాబోధన
- పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య
- ఆంగ్లమాధ్యమంలో తరగతులు
- వృత్తివిద్య, కంప్యూటర్‌లో శిక్షణ
- బాలికలకు భద్రత, హాస్టల్ వసతి



జఫర్‌గఢ్ తెలంగాణ ఆదర్శ పాఠశాల/కళాశాల

జఫర్‌గఢ్, మే 17: గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఉచితంగా ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యనందించాలనే లక్ష్యంతో 2013లో ఆదర్శ పాఠశాలలు/కళాశాలలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 192 పాఠశాలలను నెలకొల్పగా, జనగామ జిల్లాలో 8 ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. అన్నింటికి పక్కా భవనాలు, బాలికలకు హాస్టల్ వసతి సదుపాయాలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి 10వ తరగతితో పాటు ఇంటర్ వరకు చదువుకునే అవకాశం కల్పించారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులను ఏర్పాటు చేయగా. ప్రారంభంలో ఒక్కో గ్రూపులో 20 మంది చొప్పున విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు. క్రమేనా తల్లిదండ్రులు, విద్యార్థుల నుంచి డిమాండ్ పెరగడంతో సీట్ల సంఖ్యను ఒక్కో గ్రూపులో 40 సీట్లకు పెంచారు. నాణ్యమైన విద్యాబోధన, సకల సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలలు/కళాశాలలు నిరుపేద కుటుంబాల విద్యార్థులకు వరంగా మారాయి. ఆంగ్ల మాధ్యమంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యాబోధనతో పాటు ఉచిత పుస్తకాలు, నోటు బుక్కులు, దుస్తులు, బాలికలకు ఉచిత హాస్టల్ వసతిని కల్పిస్తున్నారు. ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ కళాశాల విద్యార్థులు యేటా ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్నారు. దీంతో ఈ కళాశాలల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. తెలంగాణ ఆదర్శ పాఠశాలలు/కళాశాలల్లో ఇంటర్‌మీడియట్ ఫస్టియర్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ఆరంభమైంది. ఈనెల 10 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు.

### వృత్తి విద్య, కంప్యూటర్‌లో ఉచిత శిక్షణ...

తెలంగాణ ఆదర్శ జూనియర్ కళాశాలల్లో నాణ్యమైన చదువుతో పాటు వృత్తి విద్య, కంప్యూటర్ విజ్ఞానంలో సైతం విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ఒక్కో పాఠశాలలో అకడమిక్ విద్యకు సమాంతరంగా రెండు ఒకేషనల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. చదువు పూర్తి చేసుకున్న తరువాత స్వయం ఉపాధితో పాటు వాటికి అనుబంధంగా కోర్సుల్లో విద్యార్థులు చేరేందుకు అవకాశం ఉంది. అలాగే కళాశాలలో చేరిన బాలికలకు ఎలాంటి రుసుము లేకుండా అక్కడే ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తారు. దూర ప్రాంతాల వారికి తొలి ప్రాధాన్యతనిచ్చి మొత్తం వంద మంది విద్యార్థినులకు కళాశాలలోని హాస్టల్‌లో వసతిని ఏర్పాటు చేస్తారు. బాలికల భద్రతకు సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా నర్సు, కేర్‌టేకర్ అందుబాటులో ఉంటారు.

### జిల్లాలో మొత్తం 1,280 సీట్లు..

ఇంటర్ విద్యనభ్యసించేందుకు జిల్లాలోని లింగాలఘనపురం జనగామ, జఫర్‌గఢ్, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథ్‌పల్లి, కొడకండ్ల, నర్మెట, బచ్చన్నపేట మండలాల్లో ఎనిమిది ఆదర్శ పాఠశాలలు/కళాశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులు ఉండగా, ఒక్కో గ్రూపులో 40 సీట్ల చొప్పున కేటాయించారు. అయితే ఒక్కో పాఠశాలలు/కళాశాలలో నాలుగు గ్రూపుల్లో 160 సీట్ల చొప్పున మొత్తం జిల్లాలో 1280 సీట్లు ఉన్నాయి. జూన్ 1 నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయి.

### ఈనెల 31 దరఖాస్తుకు చివరి గడువు...

ఆదర్శ పాఠశాలలు/కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31 చివరి తేది. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. హెచ్‌టీటీపీఎస్.డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు.టీఎస్‌మాడల్‌స్కూల్స్‌కామ్ అనే వెబ్‌సైట్ లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.

### రిజర్వేషన్‌లు, ఎంపిక విధానం ఇలా...

ఇంటర్ ఫస్టియర్‌లో ఒక్కో గ్రూపులో గల 40 సీట్లలో ఎస్సీలకు 15 శాతం (6 సీట్లు), ఎస్టీలకు 10 శాతం (4 సీట్లు), బీసీలకు 29 శాతం (12 సీట్లు), ఓసీలకు 36 శాతం (14 సీట్లు), ఈడబ్ల్యుఎస్‌లకు 10 శాతం (4 సీట్లు) చొప్పున రిజర్వేషన్లు కేటాయించారు. పదవ తరగతిలో సాధించిన మార్కుల మెరిట్, రిజర్వేషన్లు, ధృవపత్రాల ఆధారంగా ఎంపిక చేసి తుది జాబితాను వెల్లడిస్తారు.

### విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నాం..

**శ్రీకాంత్, ప్రిన్సిపాల్, జఫర్‌గఢ్ ఆదర్శ కళాశాల**



ఆదర్శ కళాశాలల్లో చేరిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యనందిస్తున్నాం. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఆంగ్లమాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నాం. ఇంటర్ ఫలితాల్లో ప్రతి ఏటా విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్నారు. బాలికలకు భద్రతతో పాటు ఉచిత హాస్టల్ వసతి ఉంది. చదువుతో పాటు రెండు వృత్తి విద్య కోర్సుల్లో, కంప్యూటర్ పరిజ్ఞానంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నాం. సాంస్కృతిక, క్రీడల్లోనూ పలువురు విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటారు.

# ఎమ్మెల్యే కడియం, కావ్యను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు



హనుమకొండలో కడియం, కావ్యను కలిసిన కాంగ్రెస్ నాయకులు

జఫర్‌గఢ్, మే 17: మండలంలోని రఘునాథ్‌పల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హన్మకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యలను కలిశారు. ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, మాజీ సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి పెద్దిరెడ్డి నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో కావ్య భారీ మెజార్టీతో గెలుపు ఖాయమంటూ ధీమా వ్యక్తం చేస్తూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూడాలని, పాత కొత్త అనే భేదం లేకుండా అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య, మాజీ సర్పంచ్‌లు తాటికాయల వెంకటయ్య, సురెందర్‌రెడ్డి, కోల కృష్ణమూర్తి, పెద్దిరెడ్డి, సుధీర్‌రెడ్డి, సందీప్, రాజిరెడ్డి, పాపిరెడ్డి, టేకుమట్ల కనకయ్య, చల్ల రాజు, గడ్డం రాజశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు తప్పనిసరి: సీఐ



సీసీ కెమెరాల ఏర్పాటును పరిశీలిస్తున్న సీఐ రఘుపతిరెడ్డి

జనగామ కల్చరల్, మే 17: నేరాలను అరికట్టేందుకు వ్యాపార సంస్థలు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జనగామ సీఐ రఘుపతిరెడ్డి సూచించారు. శుక్రవారం జనగామ మండలం పెంబర్తి బీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో సీసీ కెమెరాల ఏర్పాటును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనగామలో ఉన్న ఫంక్షన్ హాళ్లు, వ్యాపార సముదాయాలు, ప్రైవేటు సంస్థలు, హోటళ్లు, స్కూళ్లు, కళాశాలలతో పాటు సొంత గృహాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలు నియంత్రించేందుకు ఉపయోగపడతాయన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానమన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ భరత్, ఫంక్షన్ హాల్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను పరిశీలించాలి: ఆర్డీవో



తహసీల్దార్లతో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకన్న

స్టేషన్‌ఘన్‌పూర్, మే 17: సీఎం పేషి నుంచి వచ్చిన దరఖాస్తులతో పాటు ధరణిలో పెండిగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో ధరంసోత్ వెంకన్న సూచించారు. శుక్రవారం తన కార్యాలయంలో డివిజన్ పరిధిలోని తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ఆరా తీశారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, సరస్వతి, అంజనేయులు, అంజయ్య, వెంకటేశం, డీటీ విజయ్‌కుమార్, ఆర్ఐలు అర్జున్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవేకు భూములు ఇవ్వం

### తేల్చి చెప్పిన రైతులు



ఆర్డీవో మంగీలాల్‌తో గొడవకు దిగుతున్న రైతులు

మొగుళ్లపల్లి, మే 17: జాతీయ రహదారి నిర్మాణానికి ఒక్క గుంట భూ మి కూడా ఇవ్వమని మండల రైతులు భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్‌కు తేల్చిచెప్పారు. నేషనల్ హైవే రహదారి నిర్మాణంలో భూములు కోల్పో తున్న మొగుళ్లపల్లి, మేదరమెట్ల, ఇస్సిపేట, రంగాపురం గ్రామాల్లోని రైతు లతో మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం అవగాహ న సమావేశం ఏర్పాటు చేశారు. కాగా, సమావేశానికి హాజరైన రైతులు ప్రారంభదశలోనే సమావేశాన్ని బహిష్కరించి కార్యాల యం ముందు నిరసనకు దిగారు. మంచిర్యాల నుం చి వరంగల్ వరకు నిర్మించే జాతీయ రహదారి మొగుళ్లపల్లి, ఇస్సిపేట, మేదరమెట్ల, రంగాపు రం గ్రామాల శివారు మీదుగా వెళ్లేందుకు అధికారులు ప్రణాళిక తయారు చేశారు. ఈ క్రమంలో నాలుగు గ్రామాల్లో కూడా గతం లోనే రెండుసార్లు భూసర్వే పూర్తి చేశారు. చివరిదశలో రైతులతో సమావేశం ఏర్పాటుచేసి ముఖాముఖిగా మాట్లాడేందుకు అధికారులు ప్రయత్నించగా రైతులు అధికారుల మాటలు వినమని తేల్చిచెప్పేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయంపైనే తమ కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయ ని, కొన్నేళ్ల నుంచి బావులు, బోరు మోటార్లు, పైపులైన్లతో వ్యవసాయం చేసుకుంటున్నా మని అన్నారు. మా జీవన ఆధారాన్ని లాక్కుం టే బతికేది ఎలా అని అధికారులను ప్రశ్నించారు. ఒక్కో ఎకరం లక్షల రూపాయల విలువ చేస్తున్నాయని, ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం ఏమాత్రం సరిపడదంలేద న్నారు. కాగా ఎట్టి పరిస్థితుల్లోను రహదారి నిర్మాణం కోసం భూములు ఇవ్వబోమని, బలవంతంగా లాక్కుంటే ఆత్మహత్యలే శరణ్యమని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో మంగీలాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లిస్తుందని, రైతులందరూ జాతీ య రహదారి నిర్మాణం కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, ఆర్ఐ సురేందర్‌రెడ్డి, ఎస్సై అశోక్, నాలుగు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా డోలోత్సవం

- 8వ రోజుకు చేరిన భద్రకాళి బ్రహ్మోత్సవాలు
- భద్రపీఠ సేవ, అశ్వవాహనంపై ఊరేగిన అమ్మవారు



భద్రకాళి దేవి



ఉభయ సేవా దాతల పూజలో పాల్గొన్న కమ్మ సేవా సంఘం సభ్యులు

వరంగల్ కల్చరల్, మే 17: చారిత్రాత్మకమై న ఓరుగల్లు నగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న కల్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం 8వ రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నికం, చతుష్స్థానార్చన జరిపిన అనంతరం అమ్మవారికి డోలోత్సవం నిర్వహించారు. అమ్మవారిని దేదీప్యామానంగా అలంకరించి భద్రపీఠ సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం ఉత్సవమూర్తిని అశ్వావాహనంపై ఊరేగించారు. కల్యాణ బ్రహ్మోత్సవాల్లో ఉభయ సేవాదాతలుగా వరంగల్ కమ్మ సేవా సంఘం వారు పాల్గొన్నారు. కమ్మ సంఘం అధ్యక్షుడు మాందాటి కోటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్, భక్తులందరితో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు, పూజా సామగ్రిని సమర్పించారు. అనంతరం ఉత్సవ మూ ర్తికి అభిషేకం నిర్వహించగా మహిళలు అమ్మవారి పారాయణంతో కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, మ హాన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కూనాటి హరిబాబు, దనేకుల రాంబాబు, దొడ్డ పోలయ్య, ముప్పసాని అరుణ కుమార్, త్రిపురనేని గోపీచంద్, డాక్టర్ సుధీర్ పాల్గొన్నారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ రాయల సునీత అమ్మవారిని దర్శించుకోగా, ఆలయ ఈవో శేషు భారతి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

కొడకండ్ల మే 17: తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలని వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ పేరం రాము ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్లే అకాల వర్షాలకు ధాన్యం తడుస్తూ రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## చిన్నపెండ్యాలలో వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై రాజేందర్

చిలుపూర్, మే 17: మండలంలోని చిన్నపెండ్యాలలో శుక్రవారం చిలుపూర్ ఎస్సై ముత్యం రాజేందర్ వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులు ఉన్నందున పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు వాహనాల తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. వాహనదారులు తమ వెంట ధ్రువీకరణ పత్రాలతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి ఉండాలని, వాహనాల్లో డబ్బు, మద్యం తరలిస్తే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జయకుమార్, సిబ్బంది వీరన్న, మహేందర్, యాదగిరి, ఇంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

## 'వంగాలపల్లి రోడ్డును పునరుద్ధరించాలి'

చిలుపూర్, మే 17: మండలంలోని నష్కల్ రైల్వే అండర్‌బ్రిడ్జి నుంచి వంగాలపల్లి రైల్వేగేటుకు వెళ్ళే మార్గంలో ఉన్న బీటీరోడ్డును పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పాశం సురేశ్ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికులతో కలిసి రైల్వే అండర్‌బ్రిడ్జిని పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షానికి రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. అంతకుముందున్న బీటీ రోడ్డు నానుకుని స్వచ్ఛందంగా జేసీబీల సాయంతో తాత్కాలికంగా మట్టి రోడ్డును అనుసంధానం చేశారు. దీంతో రాకపోకలకు మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ, అండర్‌బ్రిడ్జి నిర్మాణ సమయంలో వంగాలపల్లి రైల్వేగేటు నుంచి నష్కల్ వెళ్ళేందుకు గాను రైల్వే అధికారులు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారని, ప్రస్తుతం దాన్ని మూసివేశారని అన్నారు. చిన్నపాటి వర్షానికే అండర్‌బ్రిడ్జి జలమయమవుతోందని, తద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బంది అవుతోందని, రైల్వే అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్యాల రాజిరెడ్డి, శాగంటి మణి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు పాడిగేదె మృతి



మృతి చెందిన గేదె

పాలకుర్తి, మే 17: మండలంలోని హరిజన కాలనీలో దేవేందర్‌రావుకు చెందిన పాడిగేదె గురువారం రాత్రి పిడుగు పడి మృతి చెందింది. ఇంటి ఆరుబయట చెట్టుకు కట్టేసిన గేదెపై పిడుగు పడి మృతి చెందిందని, దీంతో తనకు రూ. 60 వేలు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు దేవేందర్‌రావు కోరారు.

### శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో

## ఆరాధన మహోత్సవం



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు, ఆలయ ట్రస్టు బాధ్యులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మే 17: జిల్లా కేంద్రం లోని శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆరాధన మహోత్సవాలను నిర్వహించారు. స్థానిక దేవాలయంలో గురువారం ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధన మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు తాటిపాముల శివకృష్ణమాచార్యుల వేద మంత్రోచ్ఛరణల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ కలియుగంలో పాపభారమధికమైనపుడు తాను వీరభోగ వసంతరాయుడిగా జన్మించి ధర్మసంస్థాపన గావిస్తానని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పేర్కొన్నారని తెలిపారు. జగత్‌కల్యాణం కోసం యోగనిద్ర ముద్రితులై భక్తాదుల నీరాజనాలు స్వీకరిస్తానని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్టు ఛైర్మన్ పమ్మి సనాతనాచారి అనురాధ, ప్రధాన కార్యదర్శి తాడూరి మాదవాచారి గీతాదేవి, ఉపాధ్యక్షుడు ఎర్రోజు లక్ష్మణాచారి రమాదేవి, సహాయ కార్యదర్శి నేలకొండ మనిభాగ్యలక్ష్మీ దంపతులు, మోత్కూరి శంకర్, బొల్లోజు రత్నమాచారి, పమ్మి చిరంజీవాచారి, వెలిశాల బ్రహ్మచారి, తేలుకుంట్ల ఉపేంద్రాచారి, పమ్మి రాజు, వేణుగోపాలచారి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.